www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -137 ఆదివారం 28 జూలై 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



# మాటల యుద్ధం

అసెంబ్లీలో రేవంత్ హరీష్ ల మాటల యుద్ధం



## కౌంటర్ ,ఎన్ కౌంటర్లతో వేడి సెగలు

- అప్పులు కేవలం నాలుగు లక్షల కోట్లే..
- తెలంగాణకు స్థిరాస్థి ఇచ్చాం అన్న హరీశ్
- అప్పులు సరే..ఓఆర్ఆర్ ను ఎందుకమ్మారన్న రేవంత్
- అమ్మలా లీజ్ కు ఇచ్చాం.. చెక్ చేసుకోండి అంటూ కౌంటర్
- బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్లు, గొర్రెల పంపిణీ విచారణకు
- సిద్ధమా అంటూ రేవంత్ ప్రశ్న.. రెడీ అంటూ హరీశ్ అన్సర్

హైదరాబాద్,జులై 27, ప్రజావినికిడి:

అప్పుల విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వంపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బురదజల్లే ప్రయత్నం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్‌పై చర్చ సాగింది. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ నేతలు పదేపదే కేసీఆర్ హయంలో రూ.7 లక్షల కోట్ల అప్పులు అయ్యాయని అవాస్తవాలు చెబుతున్నారని మండిపడ్డారు. 2014లో తమ ప్రభుత్వం ఏర్పడేనాటికి వారసత్వంగా రూ.72 వేల కోట్ల అప్పులు వచ్చాయని తెలిపారు. ఈ రూ.7 లక్షల కోట్ల అప్పులలో కొన్ని చెల్లించినవి కొన్ని చెల్లించనివి ఉన్నాయన్నారు. ఇలా మొత్తంగా చూసుకుంటే తాము చేసిన అప్పు రూ.4 లక్షల కోట్లకు పైగా మాత్రమే ఉంటుందన్నారు.

మిగతా 2లో.



## మోదీపై కెటిఆర్ గరం గరం

బిజేపీకి 8 ఎంపీ సీట్లు ఇచ్చినా అదే వివక్షా?

మొదటి నుంచి తెలంగాణపై ద్వేషం నింపుకున్న

హైదరాబాద్ మెట్రో కు మాత్రం గుండుసున్నా నిధులు

గణాంకాలతో సహా వివరాలు ఇచ్చిన మాజీ మంత్రి

2లో.

## పెరుగుతున్న గోదావరి

పునరావాస కేంద్రానికి నిర్వాసితులు 52 అడుగుల వద్ద గోదావరి

తూరుబాక వద్ద రోడ్డుపైకి వరదనీరు పర్ణశాల వద్ద అదే పరిస్థితి

భద్రాచలం ప్రజావినికిడి,

భద్రాచలం వద్ద గోదావరి నేటి ఉదయం 11 గంటలకు 52.0 అడుగులకు చేరుకుంది. మూడో ప్రమాద హెచ్చరికకు అడుగు దూరంలోనే ఉంది. ఇదిలా ఉండగా భద్రాచలం ఏజెన్సీకి ఎగువన ఉన్న కాలేశ్వరం, పేరూరు వద్ద గోదావరి తగ్గుముఖం పడుతోంది. దుమ్ముగూడెం వద్ద తగ్గుముఖంలో, భద్రాచలం వద్ద పెరుగుతూ ఉంది. నేటి సాయంత్రం నుంచి గోదావరి తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది. భద్రాచలంలోని పట్టణ సరిహద్దులో ఉన్న ఏఎంసీ కాలనీలోనికి వరద నీరు చేరింది. పట్టణ బ్యాక్ వాటర్, ఆంధ్ర %-% తెలంగాణ సరిహద్దులో ఉన్న స్లూయిజ్ పనిచేయకపోవడంతో పట్టణంలోని బ్యాక్ వాటర్ గోదావరిలోనికి వెళ్లే పరిస్థితి లేకపోవడంతో కాలనీలోకి మురుగునీరు వెనుకకు పారుతుంది. దీంతో సుమారు 30



ఇల్లు ముంపునకు గురైనాయి.

ఇప్పటికే 12 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు అధికారులు తరలించారు. ఇదే క్రమంలో పర్ణశాల సబ్ స్టేషన్ వద్ద రోడ్ పైకి, దుమ్ముగూడెం మండలం తూరుబాక బ్రిడ్జి దగ్గర రోడ్డు పైకి గోదావరి వరద నీరు చేరడంతో ఆయా ప్రాంతాల్లో అంతరాయం కలిగింది.

## సరైన దిశలోనే వెళుతున్నాం



: నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధాని మోదీ

ఢిల్లీలో నీతి ఆయోగ్ సమావేశం

2047 నాటికి వికసిత భారత్ సాకారం అవుతుందని ధీమా

అన్ని రాష్ట్రాల సహకారంతో లక్ష్యాన్ని సాధిస్తామని వెల్లడి

2లో.

## కేంద్రంతో కొట్లాడి రాజకీయం చేయాలనుకుంటోంది



నాటి భారాస ప్రభుత్వం మాదిరే ఇప్పటి

కాంగ్రెస్ సర్కార్ వైఖరి

ముఖం చెల్లకనే నీతి ఆయోగ్ సమావేశానికి

సీఎం గైర్హాజరు

కేంద్ర మంత్రి బండి సంజయ్ ధ్వజం

2లో.

## షాద్ నగర్ సబ్ రిజిస్టర్ ఆఫీసులో "నకిలీ విలేకరులు"



3లో.



2లో.

## హైదరాబాద్‌లో కొత్త వైరస్...

ఎక్స్ వేదికగా భాగ్యనగరవాసులను అప్రమత్తం చేసిన

జీహెచ్ఎంసీ

నోరో వైరస్ వ్యాధి కలుషిత నీరు, ఆహారంతో

వ్యాపిస్తుందని హెచ్చరిక

చేతులు సబ్బుతో కడుక్కోవడం, కాచి చల్లార్చిన

నీరు తాగడం చేయాలని సూచన

# అసెంబ్లీలో మాటల యుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

అయినా, తాము చేసిన అప్పుల గురించి చెబుతున్న కాంగ్రెస్ నేతలు తాము కూడబెట్టిన ఆస్తుల గురించి కూడా మాట్లాడాలని సూచించారు. సీతారామ ప్రాజెక్టు, దేవాదుల, సమ్మక్క బ్యారేజీ, కాళేశ్వరం ప్రాజెక్టు, పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్, సుందిళ్ల భక్తరామదాసు ప్రాజెక్టు%ొ% ఇలా ఎన్నో ప్రాజెక్టులు కట్టి లక్షలాది ఎకరాలకు నీరు ఇచ్చామన్నారు. ఇదంతా తాము తయారు చేసిన ఆస్తులు కాదా? అని ప్రశ్నించారు. రైతు వేదికలు, కమాండ్ కంట్రోల్ రూమ్ ఇలా ఎన్నో నిర్మించామన్నారు.

రైతుబంధుపై రూ.72 వేల కోట్లు, రైతు రుణమాఫీకి రూ.28 వేల కోట్లు, ఆసరా పెన్షన్‌కు%ొ% ఇలా ఎన్నింటినో ఇచ్చామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రూ.31 వేల కోట్ల రైతు రుణ మాఫీ చేస్తామని చెప్పిందని, కానీ దానిని రూ.25 వేలకు తగ్గించిందని ఆరోపించారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచడం సంతోషమేనని%ొ% కానీ వైద్య శాఖకు నిధుల కేటాయింపు తగ్గిస్తే ఇది ఎలా సాధ్యం? అని ప్రశ్నించారు. అలాగే కేసీఆర్ పేరు నచ్చకుంటే పేరు మార్చి కిట్లు ఇవ్వాలని సూచించారు. కానీ రాజకీయాల కోసం పేదల కడుపు కొట్టవద్దని సూచించారు. ఆరు గ్యారెంటీలపై బాండ్ పేపర్ ఇచ్చి మరీ మోసం చేశారని మండిపడ్డారు. బాండ్ పేపర్ వ్యాల్యూ తీసేశారన్నారు.

ఇక నాన్ ట్యాక్స్ రెవెన్యూలో రూ.35వేల కోట్లు వస్తుందని బడ్జెట్‌లో పెట్టారని తెలిపారు. గతంలో రుణమాఫీ కోసం భూములు అమ్మితే భట్టి, శ్రీధర్ బాబు విమర్శించారని.. ఇప్పుడు రూ.10 వేల కోట్ల భూములు అమ్మి నిధులు సమీకరిస్తామని చెప్పారని తెలిపారు. రూ.24వేల కోట్లు అదనంగా ఎలా తీసుకువస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. మీ మాటపై గౌరవం ఉంటే భూములు అమ్ముకునే ప్రతిపాదన ఉపసంహరించుకోవాలన్నారు.

సాధ్యం కానీ తరహాలో ఆదాయం ఎక్కువ చూపారన్నారు. తప్పనిసరి ఖర్చులను తక్కువ చేసి చూపారని ఆక్షేపించారు. ఏకకాలంలో రుణమాఫీ అన్నారని.. కానీ బడ్జెట్‌లో రూ.26వేల కోట్లు మాత్రమే వస్తోందన్నారు. రుణమాఫీ ఇవ్వడం ఆలస్యం అయిందని రైతుల నుంచి బ్యాంకర్లు వడ్డీ వసూలు చేస్తున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం రుణమాఫీ ఆలస్యం చేసి రైతులపై భారాన్ని మోపుతుందని సీరియస్ అయ్యారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను తాము కొనసాగించామని గుర్తు చేశారు. కేసీఆర్ కిట్‌లాంటి పథకాల పేర్లు మార్చి పంపిణీ చేసినా తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు.

### అప్పుల లెక్కలు చెప్పి, అమ్మకాల లెక్కలు చెప్పడం లేదు

హరీశ్ రావు అప్పుల లెక్క చెప్పే సమయంలో అమ్ముకున్న లెక్కలు ఎందుకు చెప్పడం లేదని సీఎం రేవంత్ నిలదీశారు. ప్రాజెక్టులు కట్టినందుకు అప్పులు అయ్యాయని చెబుతున్న మాజీ మంత్రి. భూములు అమ్మిన విషయం ఎందుకు చెప్పలేదన్నారు. లక్షల కోట్ల విలువైన ఓఆర్‌ఆర్‌ను రూ.7 వేల కోట్లకు అమ్మారని ఆరోపించారు. రూ.700 కోట్ల గొర్రెల పంపిణీలో భారీ అక్రమాలు జరిగాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం ఇటీవల రూ.80 వేల కోట్లు ఖర్చు చేశామన్న బీఆర్ఎస్, ఇప్పుడు రూ.94 వేల కోట్లు అంటోందని విమర్శించారు.

అయితే తాము ఓఆర్‌ఆర్‌ను విక్రయించలేదని, అది తిరిగి ప్రభుత్వానికే వస్తుందని హరీశ్ రావు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం రూ.94 వేల కోట్లు ఖర్చయ్యాయని తాము మొదటి నుంచీ చెబుతున్నామన్నారు. బతుకమ్మ చీరలపై అసత్యాలు చెప్పి మహిళలను అవమానించారని, ఇందుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదా రికార్డ్స్ నుంచి తొలగించాలని కోరారు.

### వాటిపై విచారణకు సిద్ధమా?

2006లో కేసీఆర్ వస్తే పాలమూరు ప్రజలు ఆదరించి గెలిపించారని ముఖ్యమంత్రి అన్నారు. మరి పదేళ్లలో పాలమూరు ప్రాజెక్టులు ఎందుకు పూర్తి చేయలేదని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. రంగారెడ్డి జిల్లాలోని భూములు.. ఆస్తులు అమ్ముకున్న గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేవెళ్ల ప్రాజెక్టును నిర్వీర్యం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అబద్ధాలు చెబితేనే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారని, లోక్ సభ ఎన్నికల్లో గుండు సున్నా ఇచ్చారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ నిజాయతీగా పాలన చేసి ఉంటే%ొ% బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్లు, గొర్రెల పంపిణీ మీద విచారణకు సిద్ధమా? అని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు.

# మోదీపై కెటిఆర్ గరం గరం

హైదరాబాద్ ప్రజావినికిడి,

తెలంగాణ పై ప్రధాని మోడీ మొదటి నుంచే మనసులో ద్వేషం నింపుకున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. సాబ్ కా సాత్ సబ్ కా వికాస్ అంటూనే అందులో తెలంగాణను మాత్రం దూరం పెడుతున్నారన్నారు. ఎన్నిసార్లు తెలంగాణకు నిధులు మంజూరు చేయాలని అడిగినప్పటికీ ఆయన పట్టించుకోలేదన్నారు. ఈ మేరకు ఆయన నేడు ఎక్స్ లో ట్విట్ చేశారు. ఇతర రాష్ట్రాలపై మాత్రం ఎనలేని ప్రేమ చూపుతున్నారని దుయ్యబట్టారు. మొన్నటి కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు చేసిన అన్యాయం అంత ఇంత కాదన్నారు. హైదరాబాద్ మెట్రో కోసం నిధులు మంజూరు చేయాలని ఎన్నిసార్లు కోరినప్పటికీ పెడచెవిన పెట్టారని మండిపడ్డారు. తాజాగా ప్రకటించిన బడ్జెట్ లోనూ మళ్లీ హైదరాబాద్ మెట్రోకు మొండి చెయ్యే చూపించారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచే తల్లిని చంపి బిడ్డను బతికించారంటూ మోడీ తన తెలంగాణ వ్యతిరేకత ఎన్నోసార్లు బయటపెట్టుకున్నారని చెప్పారు. అదే ద్వేషాన్ని మన రాష్ట్ర అభివృద్ధిని నిధులు ఇచ్చే విషయంలోనూ చూపిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్రంలో ఎన్డీయే అధికారంలోకి వస్తుందన్న ఉద్దేశంతో గెలిచే పార్టీ ఎంపీలు ఉంటే మన రాష్ట్రం అభివృద్ధి అవుతుందని భావించిన తెలంగాణ ప్రజలు ఈ సారి బీజేపీకి 8 ఎంపీ సీట్లు ఇచ్చారని గుర్తు చేశారు. కానీ ఏం ప్రయోజనం అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కన్నా కూడా మనకు నిధుల్లో కోతలు పెట్టారన్నారు. మరి మన రాష్ట్రం నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. బీజేపీకి 8 సీట్లు ఇచ్చింది రాష్ట్రంపై ఇలా వివక్షను మరింత చూపేందుకేనా అని ఆయన ప్రశ్నించారు. గతంలో మేము అధికారంలో ఉన్నప్పుడు కూడా హైదరాబాద్ మెట్రోకు ఎన్నోసార్లు నిధులు కావాలని అడిగితే పట్టించుకోలేదని గుర్తు చేశారు.

# సరైన దిశలోనే వెళుతున్నాం

ఢిల్లీ జులై 27,(జర్నలిస్ట్ వార్త):

ఢిల్లీలో జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ, మనం సరైన దిశలోనే వెళుతున్నామని స్పష్టం చేశారు. వందేళ్లలో ఒకసారి వచ్చే కరోనా వంటి మహమ్మారిని కూడా మనం జయించాం అని చెప్పారు. మన ప్రజలు పూర్తి ఉత్సాహంగా, ఆత్మవిశ్వాసంతో ఉన్నారని తెలిపారు. అన్ని రాష్ట్రాలతో కలిసి 2047 నాటికి వికసిత భారత్ స్వప్నాన్ని సాకారం చేసుకుంటామని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. వికసిత్ భారత్-2047 అనేది ప్రతి భారతీయుడి ఆశయం అని, ప్రజలతోనే నేరుగా మమేకం కావడం ద్వారా రాష్ట్రాలు దీంట్లో క్రియాశీలక పాత్ర పోషించాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు.

ముద్ర, పీఎం విశ్వకర్మ, ఎన్ఈపీ వంటి సంస్కరణలు, నేర చట్టాల వ్యవస్థలో సంస్కరణలతో భారతీయ సమాజం, ఆర్థిక వ్యవస్థలో క్రమానుగుణ మార్పును సాధిస్తున్నామని తెలిపారు.

"భారత్ యువతతో కూడిన దేశం. మన కార్యశక్తి కారణంగా భారత్ యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది. మన యువతను నైపుణ్య, ఉద్యోగ కార్యశక్తిగా మలుచుకోవడంపై దృష్టి సారిద్దాం. వికసిత్ భారత్ సాకారం కావాలంటే నైపుణ్యం, పరిశోధన, ఆవిష్కరణలు, ఉద్యోగ ఆధారిత విజ్ఞానంపై అందిపుచ్చుకోవడం అవసరం. ఈ దశాబ్దం వివిధ మార్పులు, సాంకేతిక భౌగోళిక రాజకీయ రంగాలకు చెందినదే కాదు, అవకాశాలతో కూడుకున్నది కూడా. అంతర్జాతీయ పెట్టుబడులకు అనుకూలంగా మన విధానాలకు రూపకల్పన చేసేందుకు ఈ అవకాశాలను మన దేశం అందిపుచ్చుకోవాలి. భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చే పురోగతికి ఇది సోపానం వంటిది" అని మోదీ వివరించారు.

# హైదరాబాద్‌లో కొత్త వైరస్...

**హైదరాబాద్**జులై 27,ప్రజావినికిడి,

హైదరాబాద్ నగరంలో మరో వైరస్ విజృంభిస్తోంది. వేగంగా వ్యాపించే నోరో వైరస్‌పై గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ నగరవాసులను అప్రమత్తం చేసింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా జీహెచ్ఎంసీ పలు సూచనలు జారీ చేసింది. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై భాగ్యనగరవాసులకు సూచనలు చేసింది.'నోరో వైరస్ వ్యాధితో జాగ్రత్త!! కలుషిత నీరు, ఆహారం కారణంగా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది.' అని పేర్కొంది. చలిజ్వరం, వాంతులు, విరేచనాలు, నీరసం, కడుపు నొప్పి, డీహైడ్రేషన్ ఈ నోరో వైరస్ లక్షణాలు అని పేర్కొంది. ప్రస్తుతం నోరో వైరస్ కేసులు నగరంలోని యాకుత్‌పురా, మలక్ పేట, డబీర్‌పురా, పురానాహవేలీ, మొఘల్‌పురలతో పాటు పలు ప్రాంతాల్లో నమోదయ్యాయి. నోరో వైరస్ బారిన పడినవారు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు- చేతులను సబ్బుతో శుభ్రంగా కడగాలి.**
**- కాచి చల్లార్చిన, వడపోసిన నీటిని తాగాలి.**
**- ఇంటిని, పరిసరాలను క్రిమిసంహారక మందులతో శుభ్రం చేసుకోవాలి.**

# కేంద్రంతో కొట్లాడి రాజకీయం చేయాలనుకుంటోంది

కరీంనగర్ జులై 27,ప్రజావినికిడి,

: ముఖం చెల్లకనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం నాటి నీతి ఆయోగ్ సమావేశానికి డుమ్మా కొట్టారని కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. 'కేసీఆర్‌లాగా కాంగ్రెస్ కూడా మూర?పు ఆలోచనలు చేస్తోంది. గతంలో కేసీఆర్ పాటించిన విధానాన్నే రేవంత్‌రెడ్డి అనుసరిస్తున్నారు. నాటి భారాస ప్రభుత్వంలాగే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేంద్రంతో కొట్లాడి రాజకీయం చేయాలనుకుంటోంది' అని ధ్వజమెత్తారు. అభివృద్ధికి కేంద్రం సహకరిస్తుంటే దాంతో కొట్లాడదామా.. పురోభివృద్ధి దిశగా ముందుకు సాగుదామా అనే విషయాన్ని ఆలోచించుకోవాలని సూచించారు. శనివారం కరీంనగర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ''కాంగ్రెస్, భారాస పార్టీల ప్రతినిధులు అవకాశవాదులుగా వ్యవహరిస్తూ భాజపాకు వ్యతిరేకంగా శాసనసభలో తీర్మానం చేశారు. అవకాశం వస్తే కాంగ్రెస్‌లో భారాస విలీనం కావడం ఖాయం. రాష్ట్రంలో భాజపాకు పెరుగుతున్న బలాన్ని చూసి రెండు పార్టీలు ఏకమవుతున్నాయి.



కేంద్ర నిధులతో అమలయ్యే పథకాలకు సీఎం ఫొటోతోపాటు ప్రధానమంత్రి మోదీ ఫొటో కూడా పెట్టాల్సిందే. ఆయుష్మాన్ భారత్‌ను ఆరోగ్యశ్రీతో కలుపుతారా.. లేదా అన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేయాలి. తెలంగాణ ప్రభుత్వం మర్చంట్ బ్యాంకర్ల ద్వారా అధిక వడ్డీలకు రూ.వేల కోట్ల అప్పులు తెచ్చే ప్రయత్నం చేస్తోంది. దీనివల్ల ప్రజలపై మోయలేని భారం పడుతుంది. ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా కేంద్రాన్ని బద్నాం చేసే కుట్ర చేస్తోంది. కేంద్రం ద్వారా పన్నుల ఆదాయంలో తిరిగి ఇచ్చేవి రూ.26,211 కోట్లు.. నేరుగా వచ్చే నిధులు రూ.21,075 కోట్లు.. రుణాల రూపంలో రూ.62 వేల కోట్లు తెలంగాణకు అందుతాయి. రాష్ట్ర బడ్జెట్‌లోని రూ.2.91 లక్షల కోట్లలో రూ.1.09 లక్షల కోట్లను వివిధ రూపాల్లో కేంద్రమే ఇస్తోంది. తెలంగాణ నుంచి వెళ్లే జీఎస్టీ ఆదాయంలో 74 శాతం సొమ్ము తిరిగి రాష్ట్రానికే ఇస్తోంది.రాష్ట్ర ప్రభుత్వం.. రైతు రుణమాఫీకి రూ.35 వేల కోట్లు అవసరమని చెప్పి, బడ్జెట్‌లో రూ.15 వేల కోట్లు కేటాయించడం ఏమిటి? రాష్ట్రంలో 14 మంది నేతన్నలు ఆత్మహత్య చేసుకున్నా పట్టించుకోలేదు. 12 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి 90 రోజుల్లో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. గత ప్రభుత్వం ఎక్సైజ్ ద్వారా మద్యం ఏరులై పారిస్తే అదే విధానాన్ని ఈ సర్కారు అనుసరిస్తోంది.

విభజన చట్టం హామీల విషయంలో కాంగ్రెస్, భారాస అబద్ధాలు ప్రచారం చేస్తున్నాయి. కేంద్రం రూ.6,300 కోట్లతో రామగుండం ఎరువుల కర్మాగారాన్ని పునరుద్ధరించింది. రూ.1,300 కోట్లతో ఎయిమ్స్, రూ.800 కోట్లతో గిరిజన యూనివర్సిటీ, వరంగల్‌లో మెగా టెక్స్‌టైల్ పార్క్ వంటివి ఏర్పాటు చేసింది. రూ.11 వేల కోట్ల వ్యయంతో రెండు పవర్ యూనిట్లు పూర్తి చేసి ప్రస్తుతం 1,600 మెగావాట్ల విద్యుత్తును సరఫరా చేస్తోంది. మరో మూడు యూనిట్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ చేసుకుంటే రూ.21 వేల కోట్ల నిధులు విడుదలవుతాయి. గత భారాస ప్రభుత్వం ఇందుకు ముందుకు రాకుండా కమీషన్లకు కక్కుర్తిపడి ప్రైవేట్ సంస్థల నుంచి కరెంట్ కొనుగోలు చేసింది. ఈ ప్రభుత్వమూ అలాగే చేస్తోంది.కేటీఆర్, కరీంనగర్ జిల్లాకు చెందిన మంత్రి ఇద్దరూ స్నేహితులే. అందువల్లే సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు నిధులు కేటాయించాలని కేటీఆర్ అసెంబ్లీలో మాట్లాడ లేదు. శుక్రవారం కాళేశ్వరం ఆలయాన్ని సందర్శించిన కేటీఆర్ మరికొందరు ఆలయ సంప్రదాయాలు పాటించలేదు. కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించి కొండను తవ్వి ఎలుకను పట్టినట్లైందే తప్ప వారు సాధించిందేమీ లేదు" అని సంజయ్ అన్నారు.

## ఘనంగా జనహృదయనేత ఎల్బినగర్ ఎమ్మెల్యే శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు..





ప్రజావినికిడి,(ఎల్బీనగర్):27,జూలై

శనివారం రోజు అనగా అనునిత్యం ప్రజాసేవే నా ప్రాణం అనుకునే నాయకుడు, యువతరానికి ఆదర్శం, ఆదరాభిమానానికి అసలు పేరు మనందరి అభిమాన నాయకులు నా ప్రాణం,నా సర్వం మా అన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఎల్బీనగర్ నియోజికవర్గంలో ఆటోనగర్ ఇసుక లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటి కేక్ కటింగ్ చేయడం జరిగింది. అనంతరం ఎల్బీనగర్ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుల అధ్వర్యంలో జి.ఎస్.ఆర్ కన్వెన్షన్ లో నిర్వహించిన ఎమ్మెల్యే జన్మదిన వేడుకలో కేక్ కటింగ్ చేసి జన హృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఎల్బీనగర్ సీనియర్ నాయకులు, నాయకులు, ఉద్యమకారులు,మాజీ వార్డ్ ఏరియా కమిటీ మెంబర్లు,అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు, యువనాయకులు, కార్యకర్తలు,పార్టి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.జక్కిడి మల్లారెడ్డిఅధ్యక్షులుబిఆర్ఎస్ పార్టీ మన్సురాబాద్ డివిజన్జక్కిడి రఘువీర్ రెడ్డిసీనియర్ నాయకులుబిఆర్ఎస్ పార్టీ మన్సురాబాద్ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# గౌరవ వేతనం ఇవ్వలేని దౌర్భాగ్య స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం..

## మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఎన్.నవీన్ కుమార్ రెడ్డి..

## శాసనమండలిలో సమస్యలను ప్రభుత్వానికి నివేదించిన ఎమ్మెల్సీ..

ప్రజావినికిడి,(షాద్ నగర్):

కాంగ్రెస్ ప్రభుత్వం తమకు గౌరవ వేతనాలు కూడా చెల్లించడంలేదని మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శనివారం శాసనమండలిలో పలు సమస్యలను ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఎకరవు పెట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గౌరవ వేతనాల చెల్లింపులు బంద్ అయ్యాయని ఆరోపించారు. ప్రజాప్రతినిధులకు చెల్లించాల్సిన గౌరవవేతనాలు రూ.100 కోట్లకు పైనే ఉంటాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సర్పంచ్‌లు,మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ), మండల ప్రాదేశిక సభ్యులు (ఎంపీటీసీ), జిల్లా ప్రాదేశిక సభ్యులు (జడ్పీటీసీ సభ్యులు) గౌరవ వేతనాలు చెల్లించడంలేదని, తమ పదవీ కాలం కూడా పూర్తయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలకు నెలకు రూ.13 వేల



చొప్పున చెల్లిస్తున్నారని రాష్ట్రంలో ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు 539 మంది చొప్పున ఉన్నారు.ఎంపీటీసీలు 5,817 మంది, సర్పంచ్‌లు 12,769 మంది ఉన్నారు. వీరికి నెలకు రూ.6,500 చొప్పున ఇస్తున్నారు. ఈ మొత్తాన్ని నేరుగా వారి అకౌంట్లో జమ చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభు త్వం వచ్చాక స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల వేతనాలకు నిధులు విడుదల చేయలేదని ఇటీవల పదవీకాలం ముగిసిన సందర్భంగా చేస్తున్న సన్మానాల కార్యక్రమంలో తమకు గౌరవ వేతనాలు ఇప్పించాలని కార్యక్రమానికి హాజరవుతున్న మంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్యేలను వేడుకుంటున్నారని వేదనాలు ఇవ్వాలని దౌర్భాగ్య స్థితిలో ప్రభుత్వం ఉందంటూ నవీన్ రెడ్డి ప్రభుత్వానికి చురకలు అంటించారు. అదేవిధంగా షాద్ నగర్ నియోజకవర్గంలోని లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు వ్యవహారంలో స్పందిస్తూ రానున్న నాలుగేళ్ల కాలంలో ప్రాజెక్టును పూర్తి చేయాలని ప్రభుత్వానికి సూచించారు.పాడి రైతులకు సబ్సిడీ వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న డిఏ అందించాలని ఈ సందర్భంగా నవీన్ కుమార్ రెడ్డి సభలో పేర్కొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
ఆదివారం 28 జూలై 2024

# షాద్ నగర్ సబ్ రిజిస్టర్ ఆఫీసులో "నకిలీ విలేకరులు"

- సబ్ రిజిస్టర్ సాదిక్ ను డబ్బులు డిమాండ్ చేసిన ఫేక్ రిపోర్టర్లు..
- రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న మెయిన్ స్ట్రీమ్ మీడియా..
- పోలీసులకు ఫిర్యాదు చేసిన స్థానిక మీడియా ప్రతినిధులు..
- రంగంలోకి దిగిన పోలీసులు పరారైన నకిలీ రిపోర్టర్లు..
- ఇలాంటి నకిలీ రిపోర్టర్ లు ఎల్బీనగర్ లో కూడవిచ్చలవిడిగా హల్చల్ చేస్తూ వసూళ్లకు ముందంజ..
- ఎవ్వరు ఏ పేపర్ లోపని చేయకున్న వార్తలు రాయకున్న..
- వసుల్లకి మాత్రం.. మేము సైతం..అంటూ వీరి వీరంగం..




ప్రజావినికిడి,(ఎల్బీనగర్):

సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రోజు ఎన్ని డాక్యుమెంట్లు అవుతున్నాయి? ఎంత సంపాదిస్తున్నారు? మాకు డబ్బులు కావాలి ఇస్తారా? ఇవ్వరా? మీ గురించి పేపర్ టీవీల్లో వార్తలు రాయాలా.. అంటూ ఇద్దరు నకిలీ విలేకరులు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఫరూక్ నగర్ సబ్ రిజిస్ట్రేషన్ ప్రభుత్వ కార్యాలయంలో అధికారిపై ఒత్తిడి తెచ్చారు.తమకు డబ్బులు కావాలని సదరు అధికారిని డిమాండ్ చేశారు. డబ్బులు ఎందుకు ఇవ్వాలని దేనికోసం ఇవ్వాలని కార్యాలయ సిబ్బంది వారిని నిలదీశారు.ఈ సమాచారం స్థానిక మీడియా ప్రతినిధులు జర్నలిస్ట్ కేపీ,జాకీర్, ఎల్. రమేష్ కుమార్, రాఘవేందర్ గౌడ్, ఖాజాపాషా లడ్డు,వి6 రాజేష్ తదితరులు రిజిస్ట్రేషన్ కార్యాలయానికి చేరుకున్నారు. డబ్బులు డిమాండ్ చేసిన హైదరాబాద్ నుండి ఇక్కడికి వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని నకిలీ విలేకరులను మీరు ఎక్కడ పనిచేస్తున్నారో చెప్పాలని నిలదీయగా, ఏపీ,తెలంగాణ రాష్ట్రాల్లో తాము స్పెషల్ కరస్పాండెంట్ లము అంటూ దర్జాగా జవాబు చెప్పారు. ఇక్కడికి ఎందుకు వచ్చారు? అని స్థానిక జర్నలిస్టులు నిలదీయగా తాము ఖర్చులకోసం వచ్చామని సిగ్గు ఎగ్గు లేకుండా చెప్పారు. ఇదేం పని అని ప్రశ్నించగా ఖర్చులు ఉంటాయని,పెట్రోల్ డబ్బులు కోసం వస్తున్నాము వదిలేయండి అంటూ తీరికగా సమాధానం చెప్పారు.కార్యాలయ సిబ్బంది మాత్రం ఇలాంటివారు రోజు మీడియా ముసుగులో వచ్చి తమను దబాయిస్తుంటారని తమ పని తాము చేయనివ్వకుండా సతాయిస్తుంటారని సిబ్బంది తెలిపారు. ఇప్పుడు కూడా డబ్బులు డిమాండ్ చేస్తున్నారని కార్యాలయంలో పనిచేసే సిబ్బంది మీడియా ఎదుట వాపోయారు.డబ్బులు ఎందుకు ఇవ్వాలి అని వారు ప్రశ్నించారు.ఈ సందర్భంగా నకిలీ విలేకరులు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మీడియా గురించి మీకు



తెలియదా? ఖర్చులు ఉంటాయి కదా దీనిని పెద్దగా చేయొద్దు వదిలేయండి అంటూ బ్రతిమిలాడారు. ఇంతలో విలేకరిగా చెప్పిన మరో వ్యక్తి అక్కడి నుండి చెప్పా పెట్టకుండా పరారయ్యాడు.వెంటనే స్థానిక పట్టణ సీఐ విజయ్ కుమార్ కు జర్నలిస్ట్ కేపి,ఆర్.కె తదితరులు ఫోను ద్వారా పట్టణ సిఐ కు సమాచారం అందజేశారు.స్థానిక మీడియా ప్రతినిధులు ఫోన్ చేయగా ఆయన వెంటనే స్పందించి ఎస్సై శరత్ కుమార్ ను సంఘటన స్థలానికి పంపించారు.ఎస్సై శరత్ కుమార్ సబ్ రిజిస్టర్ అధికారిని ఏం జరిగిందని విచరించారు.డబ్బుల కోసం తమను డిమాండ్ చేస్తున్నారని ఇది తరచూ వేధిస్తున్నారని వారు చెప్పగానే అక్కడి నుండి మరో నకిలీ విలేఖరి కూడా చెప్పాపెట్టకుండా వచ్చిన కారులోనే ఉడాయించాడు.స్థానిక మీడియా ప్రతినిధులు పట్టుకునే ప్రయత్నం చేయగా అప్పటికే అతను అక్కడి నుండి పరారయ్యాడు. మీడియా పేరిట వసూళ్లు సరికావని వెంటనే నిందితులను అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని స్థానిక జర్నలిస్టులు కోరారు. ఏ ప్రభుత్వ కార్యాలయంలో కూడా మీడియా పేరిట వసూళ్లకు ఎవరైనా పాల్పడితే వెంటనే స్థానిక మీడియాకు సమాచారం



అందజేయాలని ప్రజలను కోరుతున్నారు. అధికారులను ఎవరు బెదిరించినా..బ్లాక్ మెయిలింగ్ లకు పాల్పడినా స్థానిక మీడియాకు వెంటనే సమాచారం అందజేయాలని వారు సూచించారు.సదరు నకిలీ విలేకరులపై స్థానిక అధికారి లిఖితపూర్వక ఫిర్యాదు పోలీసులకు చేశారు.

## మరణించిన వజ్రమ్మ భౌతిక కాయాన్ని స్వచ్ఛందంగా మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్స్ కాలేజీకి దానం చేసిన కుటుంబ సభ్యులు..

### మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్స్ బాచుపల్లి తరపున కుటుంబ సభ్యులకు అభినందనలు...

ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):



హైదరాబాదులోని ప్రగతి నగర్ వాస్తవ్యులు అయినా దుబ్బాక దయాకర్ రెడ్డి వారి సోదరి కుకునూరు సరళ మరియు ఇతర కుటుంబ సభ్యుల సమక్షంలో 26 జూలై 2024 రోజు మరణించిన వారి తల్లి గారైన దుబ్బాక వజ్రమ్మ భౌతిక కాయని స్వచ్ఛందంగా 27 జూలై 2024న మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్స్ బాచుపల్లి మెడికల్ కాలేజీకి డెడ్ బాడీని దానం చేశారు.మరణించిన తర్వాత దేహాన్ని కాల్చి పూడ్చడం కన్నా మెడికల్ కాలేజీలకు ఇవ్వడం వల్ల ఎంతోమంది వైద్య విద్యార్థులకు ప్రయోజనం చేకూరి సమాజానికి ఉపయోగపడుతుందని మమత కాలేజ్ డీన్ హరికృష్ణ వైస్ ప్రిన్సిపాల్ బి.నవీన్ కుమార్ అనాటమీ డిపార్ట్మెంట్ ఫ్యాకల్టీ ఆ కుటుంబ సభ్యులను అభినందించారు.

## శ్రీ ఎస్.పి.ఆర్ గ్లోబల్ స్కూల్లో ఘనంగా బోనాల పండుగ సంబరాలు...





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):

శ్రీఎస్.పి.ఆర్ గ్లోబల్ స్కూల్లో తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా భక్తిశ్రద్ధలతో జరుపుకునే బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించిన ఎస్ పి.ఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి అలాగే స్కూల్ యాజమాన్యంవిద్యార్థులకు చదువు, ఆటపాటలతోపాటు మన సాంస్కృతి సాంప్రదాయాలు కూడా తెలియజేయడం ఎంతగానో అవసరమని గట్టిగా నమ్మే శ్రీ. ఎస్.పి.ఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి. విద్యార్థులు వారి తల్లిదండ్రులు అలాగే ఉపాధ్యాయుల సహకారంతో మన తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుపుకునే బోనాల పండుగ యొక్క విశిష్టతను కళ్లకు కట్టేలా విద్యార్థులకు చూపించడానికి శ్రీ.ఎస్.పి.ఆర్ గ్లోబల్ స్కూల్ లో బోనాల పండుగ ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన రావడం చాలా సంతోషంగా



ఉందని తెలియజేస్తూ విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయుని , ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేసిన శ్రీఎస్.పి అర్.గ్లోబల్ స్కూల్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి.

## నకిలీ జర్నలిస్టుల పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి..

### టీడబ్ల్యూ జెఎఫ్ (ఐజెయు) జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చెక్కల శ్రీశైలం..



ప్రజావినికిడి,(షాద్ నగర్):

షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో కొంతమంది నకిలీ జర్నలిస్టులు ఏజెంట్లుగా చెప్పుకుంటూ వసూళ్లకు పాల్పడుతున్న వ్యక్తులను అధికారులు ఉపేక్షించవద్దు.అలాంటి వారిపై కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకొవాలనికోరుతున్నాం.అని అన్నారు.

## శంషాబాద్ లో బురద రోడ్డు

# గోతులతో పాట్లు..!

### ప్రమాదం జరిగితే కానీ పట్టించుకోరా..?

### గుంతల రోడ్డుతో ప్రయాణికుల ఇబ్బందులు..

### బ్యాంక్ అఫ్ ఇండియా ముందు రోడ్డు దుస్థితి ఎవరికి పట్టదా...






ప్రజావినికిడి, (శంషాబాద్):జూలై 27 రాజేంద్రనగర్ నియోజకవర్గం, శంషాబాద్ మున్సిపల్ పరిధిలో ఎక్కడ చూసినా ఏ కాలనీ లో చూసిన ఏ రోడ్డు చూసినా గుంతల రోడ్డు ప్రయాణికులు ప్రయాణం నరకయాతనగా అనిపిస్తున్న తప్పని ప్రయాణం చేయాల్సి వస్తుందని ప్రయాణికులు వాపోతున్నారు. శంషాబాద్ మున్సిపల్ పరిధిలో శంషాబాద్ నుండి (ఎయిర్ పోర్ట్ కాలనీ రోడ్డు),ఔటర్ రింగ్ రోడ్డు వెళ్లేదారిలో దారుణమైన గుంతలతో ప్రయాణికులు ప్రమాదానికి గురవుతున్న ఎవరు పట్టించుకోవడంలేదని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.శంషాబాద్ ఆర్ బి.నగర్,బ్యాంక్ అఫ్ ఇండియా ముందు గత కొన్ని నెలలు గడుస్తున్న రోడ్డు మాత్రం దయనీయస్థితిలో ఉందని బ్యాంకు ఖాతాదారులు ఎదురుగా ఉన్న కాలేజీ విద్యార్థులు బురదలో నడవలేక ఇబ్బందులు పడుతున్న ప్రజాప్రతినిధులు మున్సిపల్ అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి తాత్కాలిక చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

## బోనాల పండుగకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని ఆహ్వానించిన...

## మాజీ సర్పంచ్ కటికల రాజ్ కుమార్..

## మాజీ వార్డు సభ్యులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్..



ప్రజావినికిడి, (శంషాబాద్):జూలై 27 రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల కేంద్రం చౌదర్ గూడ గ్రామంలో పండగ సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని మాజీ సర్పంచ్ కటికల రాజ్ కుమార్,మాజీ వార్డు సభ్యులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్,చౌదరిగూడ గ్రామస్తులు బక్క అశోక్,కటికల మోహన్,వినయ్, మర్యాదపూర్వకంగా కలిసి బోనాల పండుగకు ఆహ్వానించారు.

## కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి..

## ఎన్ఎంసి కాంగ్రెస్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డిని

## కలిసిన యూసిడబ్ల్యూఏ నూతన కమిటీ సభ్యులు...



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లోని (యుసిడబ్ల్యుఏ) యూనిటెడ్ చర్చ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు చైర్మన్ , క్రిస్టియన్ మైనార్టీ రాష్ట్ర నాయకులు కల్లోజి రవికుమార్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని ఎన్ఎంసి కాంగ్రెస్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించినారు. క్రైస్తవులకు కావలసిన సంక్షేమం గురించి వివరించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ,వారిని శాలువాతో సన్మానించినారు.ఈ కార్యక్రమం లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పాస్టర్స్ చైర్మన్ బిషప్ గోడి శేఖర్ చీఫ్ పట్రన్ డా.ప్రదీప్ శ్యామ్ నూతనంగ ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు పాస్టర్ రేవ్ జెఫన్యా, జనరల్ సెక్రెటరీ పాస్టర్ దయానిధి,ట్రెజరర్ పాస్టర్ విజయ్ కుమార్,పాస్టర్ మురళి నాయక్,పాస్టర్ పరిశుద్ధ రావు, రవికాంత్,జెర్మియా, ఆర్.విజయ్ కుమార్, టేకుమూడి రాజు మిగతా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తా

## : కొలన్ హన్మంత్ రెడ్డి

### ప్రణీత్ అంటిలియా గేటెడ్ కమ్యూనిటీలో సమస్యలు

### పరిష్కరించాలని అధికారులకు ఆదేశం..





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి గ్రామం పరిధిలోని ప్రణీత్ అంటిలియా గేటెడ్ కమ్యూనిటీ లో గల సమస్య పై గేటెడ్ కమ్యూనిటీ వాసులు వారి రోడ్ సమస్య పై కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి పై అధికారులకు ఆదేశించి సమస్యని పరిష్కరించాలని తెలుపడం జరిగింది.అలాగే ప్రత్యేకంగా వారి కమ్యూనిటీకి వెళ్లి వారి సమస్య సమీక్షించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజక వర్గం ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని.. అనుఖ్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి మరియు గేటెడ్ కమ్యూనిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ డి జి పాఠశాలలో బోనాల సంబురాలు..

## పోతురాజు వేషధారణలో విద్యార్థులు..





ప్రజావినికిడి, (శంషాబాద్): జూలై 27, శంషాబాద్ మున్సిపల్ లో ఎస్ ఆర్ డి జి పాఠశాలలో బోనాల పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఎస్.ఆర్.డి.జి పాఠశాల విద్యార్థులు పోతురాజు వేషధారణలో ప్రత్యేక అలంకరణతో చేతిలో చంద్రకోల పట్టుకొని బోనాల ప్రదర్శన నిర్వహించారు.ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా బోనాల సంబురాలలో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నలంద మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని బోనాల వేడుకలు ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు. ప్రపంచంలోనే తెలంగాణ బోనాల వేడుకకు ప్రత్యేక స్థానం ఉందన్నారు.మన సంస్కృతి సంప్రదాయాలను పాఠశాల విద్యార్థులకు తెలియజేసేందుకే పాఠశాలలో బోనాల వేడుకలు,బతుకమ్మ ఉత్సవాలు తదితర తెలంగాణ ప్రత్యేక పర్వదినాలను జరుపుతున్నామని నలంద పేర్కొన్నారు. తరతరాలుగా మన రాష్ట్ర సంస్కృతిలో భాగమైన బోనాల వేడుకల సాంప్రదాయాన్ని కొత్తతరం కూడా విశిష్టతను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కౌసల్య కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు

# శివప్రసాద్ రంజిత్ పై కేసు నమోదు చేయండి..

### కాలనీ వాసులు..



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్): కౌసల్య కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శివప్రసాద్ రంజిత్ 8లక్షలు కాలనీ పైసలు దుర్వినియోగం పై కేసు నమోదు చేయండి అని బాచుపల్లీ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు.ఈ సందర్భముగా రమణి కృష్ణ మాట్లాడుతూ కౌసల్య కాలనీలో ఉంటున్న,కానీ గత మూడు సంవత్సరాలుగా కౌసల్యకాలని వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అలాగే కోశాధికారి బాధ్యతలు నిర్వర్తిస్తున్న శివప్రసాద్ మరియు రంజిత్ ఇద్దరు కూడా కౌసల్య కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అభివృద్ధికి,ప్రజా జీవనానికి అనుకూలమైన పనులు చేయాల్సి ఉంటుంది. కానీ వీరిద్దరూ గత మూడు సంవత్సరాలుగా కౌసల్య కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేయడమే కాకుండా, కాలనీ ప్రజల నుంచి వసూలు చేసిన దాదాపు 40 లక్షల రూపాయలకు సరైన లెక్కలు చెప్పకపోవడం కాకుండా, కాలనీకు సంబంధించిన 8 లక్షలు వారి సొంత అకౌంట్లో వేసుకోవడం, అంతేకాకుండా ఎనిమిది లక్షలకి ఇప్పటివరకు తగిన లెక్కలు కానీ,వివరాలు కానీ చూపించకుండా కాలనీ ప్రజల్ని మభ్యపెట్టి ప్రజల పైసలు కాజేశారు. అంతేకాకుండా కౌసల్య కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సంబంధించిన ఎన్నికల నియమ నిబంధనలు కానీ,ఆదాయం మరియు ఖర్చులకు సంబంధించిన విషయాల గురించి కాలనీకి సంబంధించిన వాట్సఅప్ గ్రూపుల్లో కానీ బహిరంగంగా కానీ ప్రశ్నిస్తే నన్ను మరియు మాకాలనీ సంబంధించిన ప్రజల్ని బెదిరించడం కాకుండా, కౌసల్య కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సంబంధించిన వాట్సాప్ గ్రూప్ నుండి కూడా ప్రశ్నించిన మమ్మల్ని, కాలనీ ప్రజల్ని తొలగించడం కాకుండా,బెదిరిస్తూ వాట్సాప్ గ్రూపులో అవమానించే విధంగా వ్యాఖ్యానాలు చేయడం కూడా వీరికే చెల్లింది.ఈ విధంగా కౌసల్య కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఉంటూ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ యాక్ట్ ప్రకారం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పూర్తిస్థాయిలో ఆడిటర్ లో ఖర్చులు మరియు ఆదాయాలకు సంబంధించిన విషయాలపై ఆడిటింగ్ చేసి రిపోర్ట్ డిస్టిక్ రిజిస్టర్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కు సమర్పించాల్సి ఉంటుంది.ఆ పని కూడా చేయకుండా ఒకవైపు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ డబ్బులు అని దుర్వినియోగం చేయడం మరియు ఎవరైనా దీనిపై నిలదీస్తే భౌతికంగా వాట్సాప్ గ్రూపులో బెదిరించడం, అవసరమైతే కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ గ్రూప్ నుండి తొలగించుతూ బెదిరించేవాడు మరియు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎనిమిది లక్షలు డబ్బులు దుర్వినియోగంపై తగిన చర్య తీసుకుని,కాలనీ అసోసియేషన్ ప్రజలకి న్యాయం చేయగలరని పోలీసును కోరారు.ఈ కార్యక్రమం లో సత్యనారాయణ, గంగారెడ్డి, బాలగంగాధర,సంతోష రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి,ప్రవీణ్ కుమార్, లింగ రెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు

## పలుఆహ్వానాలు వినతులు



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు శనివారం శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభిపూర్ రాజు ని మర్యాదపూర్వకంగా కలిశారు.సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించడం జరిగింది. ప్రపంచ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు. అదే విధంగా నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలలో బోనాల పండుగ వేడుకలకు హాజరు కావాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## గాజులరామారం కార్పొరేటర్

## రావుల శేషగిరికి ఆహ్వాన పత్రిక..



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి సంజయ్ గాంధీ నగర్ శ్రీ నల్ల పోచమ్మ శ్రీ ముత్యాలమ్మ తల్లి బోనాలకు ఆహ్వాన పత్రిక బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరికి అందజేసిన జైశ్రీరామ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో కుత్బుల్లాపూర్

## అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్...





ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు సంక్షేమ సంఘాల సభ్యులు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ని కలిసి బోనాల ఉత్సవాలతోపాటు పలు శుభకార్యాలకు ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికలు,వినతి పత్రాలు అందజేయగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.

## జీడిమెట్ల సీఐ.మల్లేష్ ను శాలువాతో సత్కరించి

## శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు..




ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో నూతనంగా బాధ్యతలు స్వీకరించి సీఐగా విధులు నిర్వర్తిస్తున్న గడ్డం మల్లేష్ ని మరియు డిఐ. కనకయ్య ను మర్యాదపూర్వకంగా కలిసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు దుదిమెట్ల సోమేశ్ యాదవ్, జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్,రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎస్ఐహరీష్ ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# ఫస్ట్ తెలంగాణ స్టేట్ గట్కా చాంపియన్షిప్ పోటీలను ప్రారంభించిన శ్రీరాములు అందెల..







ప్రజావినికిడి,(మహేశ్వరం): మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్రం గూడా గ్రామం లోని సంజీవని పార్కులో గట్కా అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఖేలో ఇండియా లో భాగంగా ఫస్ట్ తెలంగాణ స్టేట్ గట్కా ఛాంపియన్షిప్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు గారు మాట్లాడుతూ ఈ పోటీలో పాల్గొన్న వారందరినీ అభినందించారు, అలాగే ప్రతి తల్లిదండ్రులు వారి యొక్క పిల్లలకు ఇలాంటి శిక్షణ ఇప్పించాలని దీని ద్వారా మానసికంగా మరియు శారీరకంగా పిల్లలు దృఢంగా ఉంటారని, ముఖ్యంగా ఈ గట్కా పోటీల్లో బాలికలు పాల్గొనడం మెచ్చుకో దగ్గ విషయమని అన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో అమ్మాయిలకు సెల్ఫ్ డిఫెన్స్ అనేది చాలా ముఖ్యమని మరి అదే విధంగా తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని గట్కా అసోసియేషన్ వారికి తెలియజేశారు. అనంతరం గట్కా అసోసియేషన్ సభ్యులు అందరూ కలిసి శ్రీరాములు గారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట రెడ్డి గారు, స్థానిక కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి గారు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దడిగ శంకర్ గారు, జక్కిడి మధుసూదన్ రెడ్డి గారు, కొండ హేమంత్ రెడ్డి, శశిధర్ రెడ్డి,మారుతి రెడ్డి, రావుల శివ,నగేష్, బిజెపి,బీజేవైఎం నాయకులు వివిధ కాలనీవాసులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఘనంగా బోనాల సంబురాలు..










**పోతురాజు వేషధారణలో విద్యార్థులు..**

ప్రజావినికిడి,(నాగోల్): జూలై 27, నాగోల్ అజయ్ నగర్ లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో బోనాల పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు పోతురాజు వేషధారణలో ప్రత్యేక అలంకరణతో చేతిలో చంద్రకోల పట్టుకొని బోనాల ప్రదర్శన నిర్వహించారు.ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా బోనాల సంబురాలలో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కె. ప్రేమానంద చారి మాట్లాడుతూ, తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని బోనాల వేడుకలు ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు. ప్రపంచంలోనే తెలంగాణ బోనాల వేడుకకు ప్రత్యేక స్థానం ఉందన్నారు.మన సంస్కృతి సంప్రదాయాలను పాఠశాల విద్యార్థులకు తెలియజేసేందుకే పాఠశాలలో బోనాల వేడుకలు,బతుకమ్మ ఉత్సవాలు తదితర తెలంగాణ ప్రత్యేక పర్వదినాలను జరుపుతున్నామని ప్రేమానంద చారి పేర్కొన్నారు. తరతరాలుగా మన రాష్ట్ర సంస్కృతిలో భాగమైన బోనాల వేడుకల సాంప్రదాయాన్ని కొత్తతరం కూడా విశిష్టతను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె.ఉమాదేవి ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తర తరాల సంస్కృతిక భారతానికి వారధులు పౌరాణిక నాటకాలు..

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు:నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..

## పౌరాణిక నాటకోత్సవంలో పాల్గొని,కళాకారులని సన్మానించిన శ్రీవర్ధన్ రెడ్డి..

ప్రజావినికిడి,(షాద్ నగర్): శ్రీవాణి సాంస్కృతిక సంస్థ 14 వ వార్సికొత్సవం సందర్భంగా షాద్ నగర్ గణేష్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన పౌరణిక నాటకోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగాబీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొని, నాటకాలలో పాల్గొన్న కాకతీయ జియాన్ స్కూల్ విద్యార్థులను (కళాకారులు) ఘనంగా సన్మానించారు.వారితో పాటు దేపల్లి అశోక్ గౌడ్,ప్యాట అశోక్,వంశీ కృష్ణ ,హరి భూషణ్,శ్యామ్ సుందర్,సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,పౌరాణిక నాటకాలలో భాగంగా మహాభారతం రామాయణం లాంటి ప్రదర్శనలు



సమాజంలో నైతిక విలువలు మానవ సంబంధాలపై అవగాహన కలిగించేందుకు దోహదపడుతాయని, వాటిని మనం ముమ్ముందు పరిరక్షించుకోవాలని అన్నారు. అదేవిదంగా భారతీయ చలనచిత్ర చరిత్రలో పౌరాణిక సినిమాలకు ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు.పురాణ కథల్లోని పాత్రల ఆధారంగా కథలను సినిమాల్లోనే కాకుండా రంగస్థలంపై కళాకారులు ప్రదర్శించడం, తరతరాల సంస్కృతిక భారతానికి వారధులు పౌరాణిక నాటకాలని అన్నారు.ఈ కార్యక్రమం లో శ్రీవాణి సంస్కృతిక సంస్థ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి,కన్న,చారి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిఎం నాగ ప్రియ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఆకుల వీరస్వామి,తెల్ల హరికృష్ణ..



ప్రజావినికిడి,(కూకట్ పల్లి): జులై 27, కూకట్ పల్లి హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి డిపార్ట్మెంట్లో కొత్తగా బదిలీ పై వచ్చిన అధికారి డిజిఎం నాగ ప్రియ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి, పూల మొక్కని అందించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం, తెలంగాణ బీసీ వికాస్ సమితి, రాష్ట్ర సలహాదారులు, మాధవరం కాలనీ అధ్యక్షులు ఆకుల వీరస్వామి,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా,బీసీ సంక్షేమ సంఘం,బిసి జర్నలిస్టు ఫోరం, అధ్యక్షులు తెల్ల హరికృష్ణ,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా చొరవ చూపాలని కోరుతూ, నియోజకవర్గంలో పలు సమస్యల గురించి చర్చించడం జరిగింది, వారితోపాటు భాగ్యనగర్ కాలనీ హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి మేనేజర్ ప్రశాంతి కూడా పాల్గొనడం జరిగింది.

# శ్రీ మహేశ్వరి సమాజ్ మహిళా మండల్ దిల్సుఖ్నగర్ ఆధ్వర్యంలో రాఖీ &తీజ్ మేళా..





ప్రజావినికిడి,(ఎల్బీనగర్): నియోజకవర్గం న్యూ మారుతి నగర్ సంక్షేమ సంఘ భవనంలో శ్రీ మహేశ్వరి సమాజ్ మహిళా మండల్ దిల్సుఖ్నగర్ ఆధ్వర్యంలో రాఖీ %డ% తీజ్ మేళా 3 ను జూలై 27 %డ% 28 తేదీలలో నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా శ్రీ మహేశ్వరి సమాజ్ మహిళా మండల్ దిల్సుఖ్నగర్ సభ్యులు మాట్లాడుతూ తాము ఏర్పాటు చేసిన స్టాల్స్ లో డిజైనర్ వేర్,కిడ్స్ వేర్,సారీస్,డ్రెస్సెస్,రెడీమేడ్ బ్లౌజెస్, జువెలరీ, ఫ్యాషన్ ఐటమ్స్, హౌస్ హెల్డ్ ఐటమ్స్, బెడ్ షీట్స్, రాఖీస్ వంటి పలు రకాల మహిళలు పిల్లలు గృహ అవసరాలకు సంబంధించిన వస్తువులను అతి తక్కువ ధరలలో అందిస్తున్నారు.గత మూడు సంవత్సరాల నుండి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని,తమను ఆదరిస్తున్న ప్రజలకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ మహేశ్వరి సమాజ్ మహిళా మండల్ దిల్సుఖ్నగర్ ప్రెసిడెంట్ ప్రీతి శారదా, సెక్రటరీ మోనికా సోమని,పాస్ట్ ప్రెసిడెంట్ అనురాధ మందన,ప్రోగ్రాం సయోజక మిల్లన్ లకోతీయ సయోజిక శోభా బజాజ్,సోనియా శారదా తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సంక్షేమానికి 50 కోట్లు ప్రకటించడం అభినందనీయం

## తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):జులై27, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించిన 2024- 25 ఆర్థిక సంవత్సర బడ్జెట్ లో బ్రాహ్మణ సంక్షేమానికి 50 కోట్లు, దేవాదాయ శాఖకు 159 కోట్లు కేటాయించడం అభినందనీయమని అదే విధంగా బ్రాహ్మణ సంక్షేమానికి మరో 50 కోట్లు కేటాయించి ఉంటే బాగుండేది అని తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచంపల్లి రమణారావు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి సూచించారు. బ్రాహ్మణ స్వయం ఉపాధి పథకం (బెస్ట్) వివేకానంద విద్యా పథకం కోసం 800 మందిని ఎంపిక చేశారని,ఈ పథకాల కోసం 100 కోట్లు అవసరమవుతాయని బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ప్రభుత్వానికి ప్రతిపాదన పంపిన విదేశీ విద్యా పథకం కింద ఎంపికైన 300 మంది అప్పులు చేసి విదేశాలలో విద్యను అభ్యసిస్తుండగా, స్కాలర్ షిప్ లు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఈ విషయాన్ని రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన దుద్దిళ్ల శ్రీధర్ బాబు పునః పరిశీలన చేసి బ్రాహ్మణ సంక్షేమానికి మరో 50 వేల కోట్లు మంజూరు చేస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.అదేవిధంగా బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ను పటిష్టం చేస్తూ దాని కార్యవర్గాన్ని ప్రకటిస్తూ అదేత్రోవలో బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇలా చేస్తే బ్రాహ్మణ జాతి అంతా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి "సర్వేజనా సుఖినోభవంతు" అని ఆశీస్సులు అందజేసే అవకాశం ఉంటుందని అన్నారు. ఆలయాల అభివృద్ధికి 47 కోట్లు కామన్ గుడ్ ఫండ్ కింద 13.33 కోట్లు అర్చకులు ఆలయ ఉద్యోగుల వేతనాలకు 109.52 కోట్లు బోనాలకు 20 కోట్లు కేటాయించడం హర్షించదగ్గ విషయమని ప్రధాన ఆలయాల అభివృద్ధి ఇప్పట్లో సాకారం అయ్యే సూచనలు ఈ బడ్జెట్లో కనిపించడం లేదని అన్నారు.

# డిజిఎం నాగ ప్రియ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఆకుల వీరస్వామి,తెల్ల హరికృష్ణ ..



ప్రజావినికిడి,(కూకట్ పల్లి): జులై 27, కూకట్ పల్లి హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి డిపార్ట్మెంట్లో కొత్తగా బదిలీ పై వచ్చిన అధికారి డిజిఎం నాగ ప్రియని మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి, పూల మొక్కని అందించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం, తెలంగాణ బీసీ వికాస్ సమితి,రాష్ట్ర సలహాదారులు, మాధవరం కాలనీ అధ్యక్షులు ఆకుల వీరస్వామి,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా,బీసీ సంక్షేమ సంఘం,బిసి జర్నలిస్టు ఫోరం, అధ్యక్షులు తెల్ల హరికృష్ణ,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా చొరవ చూపాలని కోరుతూ, నియోజకవర్గంలో పలు సమస్యల గురించి చర్చించడం జరిగింది, వారితోపాటు భాగ్యనగర్ కాలనీ హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి మేనేజర్ ప్రశాంతి కూడా పాల్గొనడం జరిగింది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక





# 'హిట్స్' లేకున్నా భలే ఛాన్స్ పట్టిందే!

ఒక్కోసారి హీరోయిన్లు ఎంత అందంగా ఉన్నా వాళ్లకు కాలం కలిసి రాక హిట్లు ఏ మాత్రం పడకుండా ఉంటాయి. తెలుగులో అందానికి కొదవలేదు కానీ మంచి హిట్ ట్రాక్ రికార్డు ఉన్న హీరోయిన్లు చాలా తక్కువ.

ఈ క్రమంలో బిజీగా ఉన్న హీరోయిన్ల వెంట దర్శక నిర్మాతలు పడుతున్నారు కానీ టాలెంట్ ఉండి పక్కన కూర్చున్న హీరోయిన్లను మాత్రం పెద్దగా పట్టించుకోవడం లేదు.. అయితే గత కొంతకాలంగా సరైన హిట్ సినిమాలు లేకుండా ఇబ్బంది పడుతున్న ఒక హీరోయిన్ కి సువర్ణ అవకాశం దక్కింది. అసలు విషయం ఏమిటంటే సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ మీద అల్లరి నరేష్ హీరో కొత్త సినిమా మొదలైంది కదా.ఈ సినిమాలో రుహాని శర్మ హీరోయిన్గా ఎంపికైంది. ఈ మధ్య కాలంలో సైన్ధవ్, ఆపరేషన్ వాలెంటైన్ అంతకుముందు హర్ లాంటి సినిమాలు చేసి ఫ్లాప్స్ అందుకున్న ఆమె ఇప్పుడు అల్లరి నరేష్ సినిమాలో ఎంపిక కావడం ఆసక్తికరంగా మారింది. ఈ నార్త్ భామ ఇప్పటికే గ్లామర్ గేట్లు తెరిచి హిందీ సినిమా అవకాశంతో పాటు ఒక తమిళ్ సినిమా అవకాశం కూడా దక్కించుకుంది. తెలుగులో ఆమె చిలాసౌ లాంటి సినిమాతో పర్వాలేదు అనిపించుకుంది. తర్వాత కొన్ని సినిమాల్లో సైడ్ క్యారెక్టర్లు కూడా చేసింది. ఇప్పుడు ఆమె సితార లాంటి ప్రతిష్టాత్మక బ్యానర్లో సినిమా చేసేందుకు అవకాశం దక్కించుకోవడం ఒక గోల్డెన్ ఛాన్స్ అనే చెప్పాలి.



# సినిమాలు తీయని నిర్మాతలే కుట్రలు చేస్తారు: విశాల్



తమిళ సినీ నిర్మాతల మండలి తనపై ఆరోపణలు చేయడంతో విశాల్ మరోసారి వివాదంలో చిక్కుకున్నాడు. విశాల్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో మండలి నిధులను దుర్వినియోగం చేశారని ప్రస్తుత మండలి కీలక సభ్యులు ఆరోపించారు. విశాల్‌తో కలిసి పనిచేసే నిర్మాతలు, సాంకేతిక నిపుణులు తమను సంప్రదించవలసిందిగా కోరుతూ సంస్థ అధికారిక ప్రకటన విడుదల చేసింది. తమ నిధుల నుంచి దాదాపు రూ.12 కోట్లు దుర్వినియోగం అయ్యాయని, అసోసియేషన్ కు నష్టం వాటిల్లిందని కూడా ప్రకటనలో మండలి పేర్కొంది. విశాల్ తో నిర్మాతలు ఎవరూ సినిమాలు తీయొద్దని, బ్యాన్ ఆర్డర్ పాస్ చేసింది. అయితే కౌన్సిల్ నిర్ణయంపై విశాల్ ప్రతిస్పందించారు. తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో మండలి నిర్ణయాన్ని సవాల్ చేసారు. "ఇది(ఈ ఖర్చు) మీ టీమ్‌లోని మిస్టర్ కతిరేసన్ (అతడికి అన్నీ తెలుసు)తో కలిసి తీసుకున్న సమిష్టి నిర్ణయం అని మీకు తెలియదా? నిధులు సంక్షేమ పనుల కోసం ఉపయోగించాం. నిర్మాతల మండలిలోని పాత సభ్యులు, కష్టాల్లో ఉన్న వారిని ఆదుకునేందుకు ఖర్చు చేసాం" అని వివరణ ఇచ్చారు. అంతేకాదు మండలి అధ్యక్షకార్యదర్శులను ప్రగతిశీలంగా ఆలోచించమని విశాల్ కోరాడు. "మీ ఉద్యోగాలను సరిగ్గా చేయండి.. పరిశ్రమ కోసం చేయాల్సిన పని చాలా ఉంది. విశాల్ ఎప్పుడూ సినిమాలు చేస్తూనే ఉంటాడు. సినిమాలు నిర్మించని, ఎన్నటికీ నిర్మించని నిర్మాతలే నన్ను ఆపడానికి ప్రయత్నిస్తున్నారు" అని ఆరోపించారు. విశాల్ చివరిసారిగా సింగం ఫేమ్ హరి దర్శకత్వంలో 'రత్నం'(2024) చిత్రంలో కనిపించాడు. ఒక నీతిమంతుడైన ఎమ్మెల్యే అనుచరుడి కథతో భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ గా రూపొందింది. ప్రియా భవాని శంకర్, సముద్రఖని, గౌతం వాసుదేవ్ మీనన్, యోగి బాబు, మురళీ శర్మ, హరీష్ పేరడి తదితరులు నటించారు. ఈ చిత్రానికి మిశ్రమ సమీక్షలు వచ్చాయి. స్వీయదర్శకత్వంలో రూపొందిస్తున్న 'తుప్పరివాళన్ 2' చిత్రంలోను విశాల్ నటిస్తున్నాడు.

# లాంఛనంగా ప్రారంభమైన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో అల్లరి నరేష్ తదుపరి చిత్రం



%టాలీవుడ్ నటుడు అల్లరి నరేష్ కామెడీ ఎంటర్‌టైనర్‌లతో పాటు విభిన్నమైన జానర్‌లు మరియు విభిన్నమైన కాన్సెప్ట్ చిత్రాలను ట్రై చేస్తున్నాడు. ఈ నటుడు తదుపరి విలేజ్ డ్రామా బచ్చల మల్లిలో కనిపించనున్నాడు.

ఇది కాకుండా టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో నరేష్ ఇటీవలే ఒక సినిమాని ప్రకటించారు. ప్రకటన సందర్భంగా విడుదలైన కాన్సెప్ట్ పోస్టర్ సినీ ప్రియుల ఆసక్తిని రేకెత్తిస్తోంది. తాజాగా ఈరోజు ఈ సినిమా పూజా కార్యక్రమాలతో అధికారికంగా లాంచ్ అయింది. ఇంకా పేరు పెట్టని ఈ చిత్రానికి మెహర్ తేజ్ రచయిత మరియు దర్శకుడు.వారం రోజుల్లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమవుతుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నాగవంశీ, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్‌పై సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వెంకట్ ఉప్పుటూరి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి జిబ్రాన్ సంగీతం అందిస్తున్నారు.

# 'థగ్ లైఫ్' కి శింబు డబ్బింగ్



ఉలగనాయగన్ కమల్ హాసన్ మరియు స్టార్ దర్శకుడు మణిరత్నం దాదాపు 17 సంవత్సరాల తర్వాత కలిసి ఒక ప్రాజెక్ట్ ని ప్రకటించిన సంగతి అందరికి తెలిసిందే. ఈ సినిమాకి 'థగ్ లైఫ్' అనే టైటిల్ ని మూవీ మేకర్స్ లాక్ చేసారు.

తాజాగా ఈ సినిమాలో కీలక పాత్రలో నటిస్తున్న ప్రముఖ నటుడు శింబు ఈ సినిమాకి డబ్బింగ్ చెప్పడం ప్రారంభించినట్లు ప్రకటించారు. ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామాలో త్రిష, అలీ ఫజల్, సన్యా మల్హోత్రా, పంకజ్ త్రిపాఠి, ఐశ్వర్య లక్ష్మి, నాజర్, శింబు మరియు ఇతరులు ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. రాజ్ కమల్ ఇంటర్నేషనల్ ఫిల్మ్స్ మరియు మద్రాస్ టాకీస్ బ్యానర్లపై కమల్ హాసన్, మణిరత్నం, ఆర్. మహేంద్రన్, మరియు శివ అనంతి సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రతిభావంతులైన ఏఆర్ రెహమాన్ సంగీతం అందించనున్నారు.

# వారికి క్షమాపణలు చెప్పా

## : 'యానిమల్' విమర్శలపై తొలిసారి స్పందించిన రణ్‌బీర్



%ముంబయి: 'యానిమల్' విడుదలై చాలా రోజులైనప్పటికీ సినీ ప్రముఖులు ఇంకా విమర్శలు చేస్తున్నారు. తీవ్ర హింస, పలు సన్నివేశాల్లో స్త్రీని తక్కువగా చూపించడం ఏం బాలేదని ఇటీవల జావేద్ అక్తర్ మరోసారి అసహనాన్ని వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలోనే తన చిత్రానికి వస్తోన్న నెగెటివిటీపై రణ్‌బీర్ కపూర్ తొలిసారి స్పందించారు. ఇది విడుదలయ్యాక.. తాను ఇలాంటి చిత్రంలో నటించడం తమకు ఏమాత్రం నచ్చలేదని పలువురు సినీ ప్రముఖులు చెప్పారన్నారు."ప్రేక్షకులకు వినోదాన్ని అందించడం కోసమే ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. కాకపోతే అది తప్పుగా అర్థమైంది. ప్రస్తుతం ఉన్న రోజుల్లో సోషల్ మీడియా నెగెటివిటీని ఎక్కువగా వ్యాప్తి చేస్తుంది. కొంతమంది వ్యక్తులు మాట్లాడుకోవడానికి ఏదో ఒక అంశం కావాలి. అందుకే వాళ్లు ఇదొక స్త్రీ ద్వేషపూరిత చిత్రమని కామెంట్స్ చేశారు. అది నిజం కాదు. అయినప్పటికీ ప్రజల్లోకి ఆ భావన వెళ్లిపోయింది. ఇది విడుదలయ్యాక చాలామందిని కలిశా. " ఇందులో నటించకుండా ఉండాల్సింది. నువ్వు యాక్ట్ చేయడం మమ్మల్ని బాధించింది" అని చెప్పారు. అలా చెప్పిన వారిలో చాలామంది పరిశ్రమకు చెందినవారే. 'క్షమించాలి. మరోసారి ఇలాంటి సినిమా చేయను' అని బదులిచ్చా . వారి అభిప్రాయాలతో ఏకీభవించను. ప్రస్తుతం గొడవలు పెట్టుకునే దశలో లేను. నా వర్క్ నచ్చలేదని చెబితే.. తదుపరి చిత్రానికి కష్టపడి వర్క్ చేస్తా అని చెబుతా" అని రణ్‌బీర్ తెలిపారు."ఇప్పటివరకూ రొమాంటిక్, ప్రేమకథా చిత్రాల్లో నటించా. గుడ్‌బాయ్ రోల్స్ పోషించా. ఈ కథ విన్నప్పుడు భయపడ్డా. బోల్డ్, అడల్ట్ కంటెంట్ ఎక్కువగా ఉందనిపించింది. ప్రేక్షకులు అంగీకరిస్తారా? లేదా? అని టెన్షన్‌కు గురయ్యా. ఇది విడుదలయ్యాక బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టడమే కాకుండా.. విశేష అభిమానాన్ని సొంతం చేసుకున్నా" అని తెలిపారు.'యానిమల్'ను సందీప్‌రెడ్డి వంగా తెరకెక్కించారు. రష్మిక కథానాయిక. త్రిప్తి డిమ్రీ కీలక పాత్ర పోషించారు. తండ్రీ తనయుల సెంటిమెంట్‌తో రూపొందించారు. ఇందులో తీవ్ర హింసను ప్రోత్సహించడం ఏం బాలేదంటూ గతంలో పలువురు బాలీవుడ్ దర్శక – నిర్మాతలు, రచయితలు విమర్శలు చేశారు. 'యానిమల్'కు సీక్వెల్‌గా 'యానిమల్ పార్క్' రానుంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613